ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH.
Regd. No. H/SD-6

Grams: "BHOOMI"
Phones: Editorial—72127,
Offices: Three Lines—72134

ఉదయం •

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్ర భూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" 38, నరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3 (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

113398

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్ 240 సెం. మీ. వరకు సెం. మీ. కు		4.40
కంట్రాక్టు 260 సెం. మీ. 12 నెలలకు		3.80
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాజువల్		33.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలకు		37.50

(సర్చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

సంపుటి : 15 సంచిక 192 • సికింద్రాబాద్ 14—4—1975 సోమవారం • 6 పేజీలు : 25 పైసలు

మొరార్జీ దేశాయ్ నిరాహార దీక్ష విరమణ

గుజరాత్ వర్గాల హర్షం

అహమదాబాద్, ఏ ప్రిల్ 18 (పిటిఐ)

శ్రీ మొరార్జీ దేశాయ్ నేటి సాయంత్రం నిరాహార దీక్ష విరమించనందుకు గుజరాత్‌లోని రాజకీయ, తదితరవర్గాలవారు హర్షం వ్యక్తం చేశారు

ఆర్థిక సమస్యను పరిష్కరించనందుకై ఉభయ పక్షాలవారిని లోక్ సంఘర్షణ సమితి (జె.పి. ఉద్యమ నిర్వాహణకై గుజరాత్‌లో ఏర్పడిన సంస్థ) అభినందించినది.

శ్రీ మొరార్జీ నిరాహారదీక్షకు మద్దతుగా బంద్‌హారంనాడు జరపతలపెట్టిన గుజరాత్ బంద్‌లోనూ తమ ఆందోళనోద్యమ కార్యక్రమాలను అన్నిటిని సమితి ఉపసంహరించింది.

జె. పి. "ప్రభుత్వ స్తంభన" పిలుపు ఉపసంహరణ

శ్రీ మొరార్జీకి మద్దతుగా ఈ నెల 15న దేశవ్యాప్తంగా సంకీర్ణ ప్రకటనకై ప్రభుత్వ కార్యాలయాలను సంలింపజేయాలని ఇచ్చిన పిలుపును శ్రీ జయప్రకాశ్ కూడా ఉపసంహరించుకొన్నారు.

సిక్కిమ్ విషయమై పాక్ వ్యాఖ్యలపట ఇండియా ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఏ ప్రిల్ 18 (పి. టి. ఐ.)

సిక్కిమ్ పరిణామాలపై పాకిస్తాన్ వ్యాఖ్యానాలు భారత అంతరంగిక వ్యవహారాలలో జోక్యమేనని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి తీవ్ర ఆక్షేపణ తెలిపారు

సిక్కిమ్ ప్రజలు తమ అభిమతాల ప్రకటించడానికి పార్లమెంట్ వ్యవహారాలు జరుగుతున్నదని ఆయన అన్నారు.

దీక్ష విరమణ

జూన్‌లో గుజరాత్ ఎన్నికలకు ప్రధాని ఇందిర సమ్మతి

న్యూఢిల్లీ, ఏ ప్రిల్ 18 (పి. టి. ఐ)

వర్షాకాలానికి ముందే వచ్చే జూన్ నెల 7వ తేదీకి అటూ ఇటుగా గుజరాత్ విధానసభకు ఎన్నికలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన దృష్ట్యా ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ వారంరోజులుగా సాగిన తమ నిరాహారదీక్షను నేడు విరమించారు.

ఒత్తాయిపండ్ల రసం పుచ్చుకొని నిరాహార దీక్షను శ్రీ మొరార్జీ విరమించారు.

"ఈ సంవత్సరాల వయోవృద్ధుడు, స్వాతంత్ర్యోద్యమ పముఖుడు" అయిన శ్రీ మొరార్జీ అమూల్యమైన ప్రాణాలను కాపాడాలనే ఆశయంతో ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని ప్రధానిఇందిరాగాంధీ ఆయనకు కిటుకు పంపారు.

శ్రీ మొరార్జీదేశాయ్‌ని కేంద్ర రవాణా శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు రెండుసార్లు కిటుకులోని చర్చించినవిమ్మట ప్రధాని ఇందిరాగాంధీ తమ నిర్ణయాన్ని తెలుపుతూ ఆయనకు లేఖ పంపించారు.

వర్షాకాలారంభానికి ముందే గుజరాత్‌లో ఎన్నికలు జరపాలనీ, అత్యవసర పరిస్థితిని రద్దుచేయాలని కోరుతూ ఈనెల 7వ తేదీ నుంచి నిరాహారదీక్ష ప్రారంభించారు. "ఇటీవలి అంతర్జాతీయ పోకడల దృష్ట్యా అత్యవసర పరిస్థితి" రద్దు సాధ్యం కాదనే విషయం శ్రీ మొరార్జీ గమనించ గలిగినట్టు ప్రధాని తమలేఖలో పేర్కొన్నారు.

అంతరంగిక పరిపాలనద్వారా సంక్రమించిన అధికారాలను పభుత్వం వినియోగించే విషయంలో శ్రీ దేశాయ్ లోగడతమ సంశయాలను వ్యక్తంచేశారు. అదేటాన్ని "కేవలం సంఘ వ్యతిరేక, జాతి వ్యతిరేక శక్తుల వ్యతిరేకంగా" మాత్రమే పయోగించగలమని ప్రధాని తమ లేఖలో హామీ ఇచ్చారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించగలమని ఆమె తెలిపారు. ఈ సమస్యపై సూచనలు చేయవలసిందిగా శ్రీ దేశాయ్‌ని ఆమె కోరారు.

ప్రధాని లేఖ అందిన పిమ్మట, నేటి మధ్యాహ్నం కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలతో ఏర్పడిన జనసంఘర్ష సమితి సమన్వయ సంఘం శ్రీ మొరార్జీని సంప్రదించిన తదుపరి, ఆయన నిరాహారదీక్ష విరమణ నిర్ణయం గైకొన్నారు.

గుజరాత్‌లో ఎన్నికలు జూన్ 7వ తేదీనాటికి జరపాలనే తన సూచనను ఒప్పుకొన్నందుకై ప్రధాని ఇందిరా గాంధీకి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ మొరార్జీ దేశాయ్ తమ దీక్షా విరమణ నిర్ణయాన్ని ఆమెకు తెలియ పరిచారు.

బాగా నీరసించిపోయినా ఉత్సాహంగా

(మిగతా 5వ పేజీలో)

ప్రధాని ఇందిరకు మొరార్జీధన్యవాదాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (పి.టి.ఐ.)

వచ్చే జూన్‌నెలలో గుజరాత్ విధానసభ ఎన్నికలు జరపవలసిందన్న తన సూచనను అంగీకరించినందుకై ప్రధాని ఇందిరా గాంధీకి, ఉద్యమంలోని తన సహచరులకు శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు కృతజ్ఞత తెలిపారు.

నిరాహార దీక్ష విరమణానంతరం తన నివాస గృహంలో ఏర్పాటైన ప్రార్థనా సమావేశంలో ప్రసంగిస్తూ, వారు వివిన్న మైన ఆలోచనలను కలిగిఉన్నప్పటికీ తన సూచనను వివరికైనా అంగీకరించినందుకు వారు తన ధన్యవాదాలకు అర్హులని ఆయన అన్నారు.

నేటి పరిణామం తన విజయంగా భావించుకోదలచలేదని ఆయన అన్నారు. సంక్షోభ సమయంలో నిస్వార్థత, నిర్భీతి తదితర ఆదర్శాలను గాంధీజీ బోధించారని, తాను చేసినదల్లా వాటిని అనుసరించడం మాత్రమేనని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య రక్షణకై తాను నిరాహార దీక్ష జూనానని, తన జీవితం తుది దినాలలో ప్రజాస్వామ్యం విధ్వంసాన్ని సహించ జాలనని ఆయన అన్నారు

హర్యానా సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని ఇందిరనుండి తనకు లేఖ అందినదని, నిరాహారదీక్ష కొనసాగింపులా మానాలా అనే విషయంలో నిర్ణయం, కమ్యూనిస్టేతర పతిపక్షాలకు వదలివేశానని ఆయన తెలిపారు

నిరాహారదీక్ష విరమించవలసిందిగా ఆ పార్టీ నాయకులు శ్రీ దేశాయ్‌ను ఏకగ్రీవంగా కోరారు.

జూన్ 7 వ తేదీకి అటూ ఇటూ ఎన్నికలు జరపాలని తానే సూచించినట్టు శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

జనసంఘ నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వానీ, కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా, పతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ అశోక్ మెహతా తమ హర్షం ప్రకటించారు.

సైనిక తిరుగుబాటులో ఛాద్ అధ్యక్షుని మృతి

ఎన్‌జమెనా, ఏ ప్రిల్ 18 (ఎ.ఎ.పి.)

ఛాద్‌లో నేడు జరిగిన సైనిక పోలీసు తిరుగుబాటులో అధ్యక్షుడు టామ్‌బలీబాయ్ మరణించినట్టు అధికార ప్రకటన పేర్కొంటున్నది.

అభిషేక తీర్థం త్రాగి ఎనిమిది మంది మృతి

కలకత్తా, ఏ ప్రిల్ 18 (పి.టి.ఐ)

పశ్చిమ బెంగాల్‌లోని ఒక గ్రామంలో శివలింగానికి అభిషేకం చేసిన పాలగ్రామ తీర్థం త్రాగిన ఎనిమిదుగురు ఈ నెల 11 న మృతి చెందారు ఈ తీర్థం త్రాగిన మొత్తం 22 మంది తీవ్ర అనారోగ్యానికి గురికాగా వారందరినీ సమీపంలోని పాఠశాల ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కానిఎనమందుగురు మృతిచెందారు.మిగతా వారు కూడా పమాద స్థితిలోనే ఉన్నారు.

ఉపరాష్ట్రపతికి నేత్ర పరీక్ష

హైదరాబాద్, ఏ ప్రిల్ 18 (పిటిఐ)

ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి సరోజినీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివరెడ్డి నేడు ఉదయం నేత్ర పరీక్ష చేశారు జెట్టి కుమారుడికూడా ఆయన నేత్రపరీక్ష చేశారు

ఛాద్‌లో సైనిక తిరుగుబాటు

ఎన్‌జమేనా (ఛాద్).ఏ ప్రిల్ 18 (ఎ.ఎ.పి)

ఛాడ్ సైన్యం, పోలీసులు తిరుగుబాటు జరిపి అధ్యక్షుడు ఎన్ గార్టాటామ్‌బలీ బాయిను అధికారం నుండి తొలగించారు.

అంతకుముందు తిరుగుబాటు దారులకు అధ్యక్షుని అంగరక్షక దళానికిమధ్య కొన్ని గంటలసేపు కాల్పులు జరిగాయి

అధికార పక్షపనులేవీ పలువడలేదు. వీధులలో పజలు గుంపులుగా ఎంతోషంగా తిరుగుతూ టామ్‌బలీ బాయ్ "చనిపోయాడు" "మనం జయించాం" అని కేకలు వేశారు

భారత కాలమానం పకారం నేడుమధ్యాహ్నం 2.45 గంటలకు కాల్పులు ఆగిపోయినవి పరిస్థితి పూర్తిగా సైన్యం పోలీసుల అదుపులో ఉన్నట్టు తెలుస్తున్నది



ప్రపంచ తెలుగు మహాసభల గోష్ఠి కార్యక్రమాలకు ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు పారంభించినప్పటి దృశ్యం రాష్ట్రపముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, విద్యా మంత్రి తదితరులను చిత్రంలో చూడవచ్చు)

తెలుగు చిత్రాలను విదేశాలకు పంపాలని ప్రతినిధుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, ఏ ప్రిల్ 18

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భముగా విదేశాలనుండి వచ్చిన పతినిధులకు తెలుగు చలనచిత్ర నిర్మాతదర్శకులు, నటీనటులను పరిచయం చేయడానికి ఈ రోజు మధ్యాహ్నం 4 గంటలకు రవీంద్రభారతిలో మహాసభల తెలుగు చలనచిత్ర ఉపసంఘం ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసినది.

డాక్టర్ సి నారాయణరెడ్డి చిత్రపరిశ్రమ వారిని పరిచయం చేశారు శ్రీయుతులు బి. ఎన్. రెడ్డి, బి. నాగిరెడ్డి, చక్రపాణి, ఎల్. వి. పసాద్, కడారు నాగభూషణం, దుక్కిపాటి మధుసూదనరావు, కమలాకర కామేశ్వరరావు, అడి నారాయణరావు, కొమురీ ఎం. ఎస్. రెడ్డి, కె.వి.యస్. రాజు, ఆదుర్తి సుబ్బారావు, యు. విశ్వేశ్వరరావు తమ్మారెడ్డి కృష్ణమూర్తి, శ్రీధరరావు, కె. విశ్వనాథ్, బాపు, రామానాయుడు, కె. రాఘవ, తిలక్, లక్ష్మీదీపక్, యస్ రాజేశ్వరరావు, బి.ఎన్. ఆర్, డి.వి. నరసరాజు, ఎన్. టి. రామారావు, అక్కినేని నాగేశ్వర రావు, శోభనబాబు, శారద, చలం, అంజలి, శాంతకుమారి, జి. వరలక్ష్మి, రమా పభ, మాలతి శోభన పభాకర్‌రావు, కాంతమాల, లక్ష్మీరాజ్యం, తాజీ శ్రీ మిక్కిలినేని, సి. హెచ. నారాయణరావు, ఎం. పభాకర్ రెడ్డి, గుమ్మడి, కృష్ణంరాజు, జమున, సావిత్రి, సుశీల, పేకేటి శివరాం, నేండ్ల వేణుమాధవ్, చిత్రాబాబు ఈ సమావేశానికి హాజరైనారు.

విదేశీ పతినిధులు తమను తాము పరిచయం చేసుకున్నారు. జాంబియా పతినిధి శ్రీ కోటేశ్వరరావు తదితరులు తమదేశాలకు తెలుగు చిత్రాలను పంపడానికి ఏర్పాట్లు చేయాలని కోరారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అన్న పూర్ణా ఇంటర్నేషనల్‌ద్వారా తాము తెలుగు చిత్రాలు ఎగుమతిని సంకల్పించినట్టు తెలిపారు. ఎన్. టి. రామారావు, యు. విశ్వేశ్వరరావు జమునకూడా పసంగించారు.

నేడే సిక్కింలో రిఫరెండం

గాంగటక్, ఏ ప్రిల్ 18 (పిటిఐ)

సిక్కింలో చోగ్యాల్ అధికారాన్ని రద్దు చేయాలనీ, సిక్కింను భారత దేశంలోని రాష్ట్రాలలోని ఒక రాష్ట్రంగా ఉండేస్థాయిని కల్పించాలనీ సిక్కిం అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానంపై రేపు సిక్కిం రాష్ట్రమంతటా పజలు "రిఫరెండం" విధానంలో వోటు చెయునున్న సందర్భంగా సిక్కిం రాజకీయ భవితవ్యం రేపు నిర్ధారణ కానున్నది.

ఈ రిఫరెండం ఫలితాలు ఈ నెల 16న పకటిస్తారు.

ఈ నెల 10న సిక్కిం అసెంబ్లీ సభ్యులందరూ ఏకగ్రీవంగానే ఈ తీర్మానాన్ని ఆమోదించినప్పటికీ పజలు నిజంగా దీనినే సమర్థిస్తున్నారా అనే విషయంపై ఎవ్వరికీ ఎట్టి సందేహాలులేకుండా చేయడానికి రిఫరెండం నిర్వహించడానికే సిక్కిం అసెంబ్లీ నిశ్చయించుకున్నది.

ఈ తీర్మానంపై సిక్కిం పజల నిర్ణయం పూర్తిగా అనుకూలంగానే ఉంటుందన్న విషయం ముందుగా స్పష్టమౌతున్నదేనని సిక్కిం ముఖ్యమంత్రి బాజీ లెండుప్ దోర్జీ సిక్కిం కాంగ్రెస్ నాయకులు చెప్పారు.

రేపు రిఫరెండం జరుగనున్న సందర్భంగా దానికి సంబంధించిన వాక్కుల సేకరణపై భారతదేశం, విదేశాలకు చెందిన పతికా పతినిధులు ఇక్కడికి చేరుకుంటున్నారు.

ఇదిలా ఉండగా సిక్కిం కాంగ్రెస్ కార్యకర్తల అసెంబ్లీ సభ్యుల మంత్రుల నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని పాంతాలూ పర్యటిస్తూ వస్తున్న పముఖ సమస్య, దానిపై పజలు తమ భావాన్ని పకటించవలసిన పద్ధతిని గురించి పజలకు వివరిస్తున్నారు.

అసెంబ్లీ ఆమోదించిన తీర్మాన పాఠం గల బ్యాలెట్ కాగితాలను పజలందరికీ లభ్యమయే ఏర్పాట్లు చేశారు పతివ క్తి

(మిగతా 4వ పేజీలో)

కేంద్ర మంత్రి గుజాల్ ఆంధ్రభూమి కార్యాలయ సందర్శన

(ఆంధ్రభూమి పతినిధి)

సికింద్రాబాద్, ఏ ప్రిల్ 18

కేంద్ర సమాచార, పసారశాఖల మంత్రి శ్రీ ఐ. కె. గుజాల్ నేడు "దక్కన్ క్రానికల్", "ఆంధ్రభూమి" కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ చిన్న మధ్యతరహా పత్రికలకు సర్వవిధాలా పభుత్వ మద్దతుకు అయన హామీ ఇచ్చారు.

ఆయన కార్యాలయానికి రాగానే మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. పట్టాభిరామ్, మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె. ఆర్. నందగోపాల్, టెక్నికల్ అడ్వయిజర్ శ్రీ కె. ఆర్. గోవిందరావ్, పార్టనర్ డాక్టర్ కె. ఆర్. విఠల్‌రావు సభ్యులు ఎదురేగి స్వాగతమిచ్చారు

కార్యాలయంలో వివిధ విభాగాలను మంత్రి తిలకించారు.

"దక్కన్ క్రానికల్" కొత్త స్థాయి నుండి పారంభమై సాధించిన పురోగతిని, గత 38 సంవత్సరాలుగా పజలకు చేసిన సేవను శ్రీ కె. ఆర్. పట్టాభిరామ్ మంత్రికి వివరించారు. చిన్నపత్రికలకు సహాయాన్ని మంత్రి కొనసాగించగలరని ఆయన ఆశాభావం పకటించారు

మంత్రి శ్రీగుజాల్ సమాధానంచెబుతూ పెన్ విజ్ఞానానికై దక్కని భవనం నిర్మించినందుకై యాజమాన్యాన్ని అభినందించారు. పత్రిక సాధించిన అభివృద్ధిని పశంసిస్తూ సాధ్యమైన సహాయమంతా చేయటానికి హామీ ఇచ్చారు.



కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజాల్ ఈ నెల 18వ తేదీన "దక్కన్ క్రానికల్ ఆంధ్రభూమి" కార్యాలయాన్ని సందర్శించినప్పటి దృశ్యం చిత్రంలో దక్కన్ క్రానికల్ మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. పట్టాభిరామ్, మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె. ఆర్. నందగోపాల్, టెక్నికల్ అడ్వయిజర్ శ్రీ కె. ఆర్. గోవిందరావ్, పార్టనర్ డాక్టర్ కె. ఆర్. విఠల్‌రావులను కూడా చిత్రంలో చూడవచ్చు.

శ్రీశ్రీ విడుదల

హైదరాబాద్, ఏ ప్రిల్ 18 (పిటిఐ)

నిన్న అరెస్టుచేసిన విప్లవ రచయితల సంఘం అధ్యక్షుడు మహాకవి శ్రీశ్రీని నేడు విడుదలచేశామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రపంచ తెలుగు మహాసభలో నేటి సాయంత్రం పకటించారు.

ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతున్న కాకతీయనగర్ వద్ద అత్యంతరకరమైన కరపత్రాలు పంచుతున్నందుకు, నిరసన పదర్శన జరపినందుకు, శ్రీశ్రీని ఇతరత విప్లవ రచయితలు, పి. డి. ఆర్. విద్యార్థినులను పోలీసులు అరెస్టు చేశారు.

ఈ మహాసభల సందర్భంలో సన్మానమన్న పభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ,మహాసభలను బహిష్కరించవలసిందిగా పజలకు విప్లవ రచయితల సంఘం తరఫున శ్రీశ్రీ విజ్ఞప్తిచేసి ఉన్నారు.

"పభుత్వ సన్మానాలకన్నా కారాగారవాసమే మంచిదని" శ్రీశ్రీ ముఖ్యమంత్రికి తమ సమాధానంలో తెలిపారు

శ్రీశ్రీ పభృతుల అరెస్టులను ఖండిస్తూ వారిని వెంటనే విడుదల చేయవలసిందిగా విప్లవ రచయితలు, విద్యార్థులు సమాజం, తదితర రచయితలు, మేధావులు, పౌర హక్కుల సంఘాలు పభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

లెబనీసు ఫలాంగిస్టుల దాడిలో 11మంది మృతి

బెరూట్, ఏ ప్రిల్ 18 (రాయిటర్)

లెబనాన్ ఫలాంగిస్టుల దాడిలో 11 మంది మరణించారనీ, 28 మంది గాయపడ్డారనీ పాలస్తీనా గెరిల్లాలు పకటించారు

బెరూట్ నగర సమీపాన పాలస్తీనా జాతీయులు పయనిస్తున్న బస్సుపై ఈ అకస్మిత దాడి జరిగింది.

తెలుగు అంతర్జాతీయ స్వరూపం సంతరించుకోవడానికి నాంది

మహాసభలలో చర్చాగోష్ఠుల కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ పి. వి. నరసింహారావు అభిభాషణ

(ఆంధ్రభూమి పతినిధి)

కాకతీయనగర్, ఏ ప్రిల్ 18

తెలుగుభాష కొత్త అంతర్జాతీయ స్వరూపాన్ని సంతరించుకోవడానికి నగరంలో వారం రోజులపాటు జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభలు నాందీకాగలవని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వి నరసింహారావు నేడు అభిప్రాయం పకటించారు.

వాగర్థాల పీఠంలో చర్చాగోష్ఠుల కార్యక్రమానికి పారంభోత్సవం చేస్తూ భాష విస్తరించి, పాంతీయ హద్దులను అధిగమించిన కొద్దీ దాని స్వరూపం మారుతుందనీ, మారతతప్పదనీ ఈ మార్పులు ఉమ్మడుకునే శక్తిభాషలో ఉండాలని శ్రీ నరసింహారావు అన్నారు.

ఏదో ఒక పాంతంలో మాట్లాడే తెలుగు అనేభావం విడనాడి, ఇతర పాంతాలలో వాడుకలో ఉన్నతెలుగు మాండలికం భాషా వైవిధ్యంలో ఒక భాగమని అంగీకరించాలని ఆయన హితవు చెప్పారు. భాషా వికాసానికి ఇది అవసరమన్నారు. భాష అనేది ఒకరి నొకరు అర్థంచేసుకొనే సాధనం. అర్థం చేసుకోలేకపోతే మనితాదు అగాదాలుకూడా సాధ్యంకాదు దిగ్దర్శన మాత్రంగా చెప్పాలంటే పతిభాషకు మాండలిక స్వరూపం ఉంటుంది. అలా రాష్ట్రం, దేశం, అంతర్జాతీయ స్థాయి భేదాలనుబట్టి ఈ స్వరూపం మారుతూ ఉంటుంది. రాష్ట్రంలో ఉన్న పజలందరూ ఒకేరకంగా మాట్లాడుతుంటారు యానలో ఉదాహరణకు మన రాష్ట్రంలోనూ, ఆంధ్రదేశంలోనూ, ఉత్తరాది రాష్ట్రాలలోను మాట్లాడే ఇంగ్లీషు ఉచ్చారణలోను కంగ్లాండ్‌లో మాట్లాడే భాషలోను బాలా తేడాలు ఉన్నాయి అయితే ఈ వైవిధ్యాలను ఇంగ్లీషువారు అంగీకరించి, అందరు మాట్లాడే ఇంగ్లీషు భాషే నని అంగీకరించారు కాబట్టే అది అంతర్జాతీయ భాషకాగలిగినదని ఆయన ఉదహరించారు. ఏ పాంతపు వైశిష్ట్యాలు ఆ పాంతం వారు మాట్లాడే భాషలో రాతతప్పదని ఆయన సోదాహరణంగా చెప్పారు

భాషా సౌష్ఠవం పెరిగి, అవధానులు భావగాన, గ్రంథాలయాల భావగాన నిలిచిపోకుండా, పామరులకు అందుబాటులోకి వచ్చి వారు దానిని విశేషంగా వాడినప్పుడే భాషా వికాసానికి అవకాశం కలుగుతుందని శ్రీ నరసింహారావు వివరించారు, అయితే భాషా వికాసానికి కృషి జరిగేప్పుడు పవిత్రాలు అధికమ. అంతర్యోధరం రాకూడదని. దానివల్ల భాషకు నష్టం వాటిల్లుతుందని శ్రీ నరసింహారావు హెచ్చరించారు.

తెలుగువారి నిత్యజీవితంలోను, దైనందిన కార్యకలాపాలలోను పభుత్వ కార్యకలాపాలలోను తెలుగును ఎంతవరకూ పవేశపెట్టగలిగామనే అంశం పరిశీలించాల్సారు. ఉక్కుపనిలో ఒక్కతెలుగేకాదు. ఇతర భాషల విషయంలోకూడా . నూటికి నూరు వాళ్ళు సవంత దేకూరులేదన్నారు. ఇంగ్లీషు భాషపట్ల పామరులలో దానాలి మోజు పెరుగుతున్నదని చెబుతూ, ఇంగ్లీషులో ఉన్నదేమిటో తెలుగులో లేనిదేమిటో

(మిగతా 5వ పేజీలో)

ప్రపంచ తెలుగు మహాసభలు —నేటి కార్యక్రమం

ఉదయం 9 గంటకు పదేశాలలో తెలుగు వారు అను అంశంపై దర్శాగోష్ఠి డాక్టర్ సి సెల్. దేవానందరావు శ్రీ ఎన్. రామయ్య, హారవన్ శ్రీ పి. బి. సన్యాసి (పక్షిణా పికా)లతో కూడిన అధ్యక్షవర్గం అధ్యక్షత వహిస్తుంది.

మలేషియాకు చెందిన శ్రీ దాడి శ్రీరాములు పరాసాన్యాసం సమర్పిస్తారు. డాక్టర్ వేటూరి ఆనందమూర్తి సమీక్షిస్తారు.

మధ్యాహ్నం 2 గంటలకు వాగర్థాల పీఠం (పబ్లిక్ గార్డెన్ మైదానం)లోనే పాహిత్యంపై గోష్ఠులు జరుగుతాయి.

తెలుగు సాహిత్య పకాశంపై జరిగే గోష్ఠిలో డాక్టర్ ఎస్వీ జోగారావు పధాన వ్యాసం సమర్పిస్తారు.

సాహిత్య అవధానం అను అంశంపై

(మిగతా 5వ పేజీలో

విశ్వవిద్యాలయ పరీక్షలలో అవక తవకల దర్యాప్తు

ఏకసభ్య కమిషన్ నియామకం

హైదరాబాద్, ఏ ప్రిల్ 18 (పి. టి. ఐ)

1973-74 లో విశ్వవిద్యాలయ పరీక్షలలో జరిగిన అవకతవకలను గురించి దర్యాప్తుచేసి తగు సిఫారసులు చేయడానికి "హైకోర్టు మాజీన్యాయమూర్తి శ్రీ వి. పార్థసారథిని ఏకసభ్య కమిషన్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పి. జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోలర్ ఎం. వి. పట్టాభిరామన్ నేడు ఈ సమాచారాన్ని వెల్లడించారు.

ఆయన ఒక పత్రికా పకటనను విడుదలచేస్తూ 1973-74 లో జరిగిన విశ్వవిద్యాలయ పరీక్షలలో చాలా అవకతవకలు జరిగినట్లు విద్యార్థులు వర్సాయని జరిగిన రిజిస్ట్రేషన్ నెంబరు లేకుండా చాలామంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయినారనీ, వేరేవి అభ్యర్థులు ఒకే రోల్ నెంబరు వచ్చారనీ, పరీక్ష ఫలితాల విడుదల కూడా అత్యంతరకరమైన పద్ధతిలో జరిగిందనీ కొందరు అభ్యర్థులు దమ పేర్లను సక్రమంగా రిజిస్టరుచేయించుకున్నా వారి ఫలితాలు పకటింపబడకపోయి ఉండవచ్చునని తెలియజేశారు

ప్రపంచ తెలుగు మహాసభలకు విచ్చేసిన ప్రతినిధులకు హైదరాబాద్ నగరంలోని ప్రముఖ వస్త్రాల కేంద్రం నుండి స్వాగతం

21% వరకు గల తగ్గింపులో మీకు నచ్చే వస్త్రాలను తీసుకొని వెళ్ళండి

	మార్కెట్ రేటు	క్లియరెన్స్ సేల్ రేటు	
హైదరాబాద్ బెస్ట్ ప్రింట్స్ కాటన్ చీరెలు	24-75	16-90	ఒకటి
పొంగి పూలి ప్రింటెడ్ చీరెలు	92-00	69-90	"
ఎపాసిస్ ప్రింట్స్ రియల్ పూలి పూలి చీరెలు	99-75	77-75	"
పాపులర్ ప్లెయిన్ పూలిపూలి చీరెలు	88-50	గొప్ప వింత	
ఆటో వాయిల్ చీరెలు	83-75	53-25	ఒకటి
2×2 బ్లౌజ్ పీసులు (డిలక్స్)	12-50	7-50	"
2×1 బ్లౌజ్ పీసులు	6-50	3-95	ఒకటి
మోడెర్నా పాలిస్టర్ సూటింగ్స్	63-85	49-75	పీటర్
చిరిటిక్ ఎబుల్‌సిల్ సూటింగులు (బెస్ట్‌టెక్స్)	128-00	89-90	"
కోహినూర్ ప్యాన్సీ చిరికాట్ షర్టింగ్స్	23-75	15-95	"
జియాజీ ప్రింటెడ్ కాటన్ షర్టింగ్స్	6-50	4-70	"
బిస్కిన్ డెనిమ్	8-85	8-80	"
పాపులర్ డెనిమ్	7-90	6-80	"
బిస్కిన్ కలర్ బ్లవర్	15-95	14-85	"

మొదటి అంతస్తు,
న్యూమార్కెటింగ్ కాంప్లెక్స్,
మంజూకేఫ్ ఎదుట,
తిలక్ రోడ్ ఆఫ్ అబిడ్స్,
హైదరాబాదు, ఫోను: 46209

కియారా హౌస్

1974 - దక్షిణమధ్య రైల్వేకు క్లిష్టతరమైన లాభదాయకమైనసంవత్సరము

దక్షిణ మధ్య రైల్వే సంక్షిప్త చరిత్ర 1974-75 సం. కాలములోనే స్థానాన్ని ఆక్రమిస్తోంది. ఈ ఏడాది పారంభంలోనే, గడచిన అనేక సంవత్సరాల నుండి మిక్కిలి శ్రద్ధతో పరిరక్షిస్తూవచ్చిన ఘోరైల్వేకు సంబంధించిన మిగులు నిధులన్నిటినీ తారుమారుచేసే అనేక పరిస్థితులు ఏదురయ్యాయి. ఈ సంవత్సరము మొదట్లో కొగ్గు కొరత మూలంగా రైళ్లను రద్దుచేయాలిసివచ్చింది. దీనివల్ల ప్రయాణీకుల ఆదాయము క్షీణించింది. దేశనిర్దేశక సూచనం, సిఫార్సులను అనుసరించడం, కరువుభత్యంలో కాలక్రమేణా వచ్చిన పెరుగుదలలు, మియాభాయి సంఘం సిఫార్సులను అనుసరించడంవల్ల కలిగిన ఫలితాలు అవసరతకలకలను నిర్మూలించడం 10 గం. పనిని పవేశపెట్టడం, సిబ్బంది సంఖ్యా పరిశీలన, ఉద్యోగులకు కలిగించబడిన ఇతర సౌకర్యాలవల్లను సిబ్బందికొరకు చేయబడే ఖర్చులను, తద్వారా నిర్వహణ ఖర్చులను పెంచాయి. కొగ్గు డీసెలుఆయిలు, కందెన వస్తువులు, ఇనుము ఉక్కు, సిమ్మెంటు, రంగులు మొదలైనవాని ధరలు నిశితంగా పెరుగుటవలన ఈపరిస్థితి ఇంకా అధ్వాన్నమైనది.

పారిశ్రామిక సంబంధాలు మెరుగుపడుతాయని భావించబడినను మరోవిధంగా జరిగింది. చిట్టచివరికి సమ్మెగా పరిణమించింది. దీనిమూలంగా రైల్వేల నిర్వహణకు తీవ్రమైన అవరోధం ఏర్పడింది. మా అంచనా దోస్తేలిని తారుమారు చేసింది. 1974-75 సంవత్సరము బడ్జెటులో సుమారు రు 4 కోట్లు లోటు తప్పక వుండగలదని అగుపించింది. కాని యీసంవత్సరము ఆఖరికి ఈ లోటు సుమారు 7 కోట్లు మిగులుగామారింది. బడ్జెటులో ఆపరేటింగ్ నిష్పత్తి 91 2 శాతం నిర్ణయించబడగా అది 88 3 శాతానికి తగ్గింది. బడ్జెటు సమర్పించబడినపుడు నిర్ణయించబడిన ఈరైల్వే మూలధనానికి ఇవ్వాలిసిన వాటా (సేఫిటల్ ఎట్ చార్జి) 3.6 శాతం అంచనావేయబడగా అది 7.7 శాతానికి అభివృద్ధి చెందింది. సాధించబడిన ఫలితాలు మూలంగా ఈ రైల్వే నిర్వహణలో సాధించబడిన ప్రగతిగూర్చి వాయాలందే అనేక సంపుటాలు వాయడానికి సాధ్యమౌతుంది. దీనిమూలంగా ఈ రైల్వేకి జరిగిన నష్టమంతా అది ఏవిధంగా కృషిచేసి కోలుకున్నది, రైల్వే ఉద్యోగులు సాధించాలని నిర్ణయించిన ఆశయాలను వారు ఏవిధమైన స్వచ్ఛాంతర కృషి మూలంగా సాధించినది విశదమౌతుంది. దీనిగూర్చి ఎంతోమనంగా వర్ణించవచ్చును. ఎందువల్లనంటే అది చాలా ప్రాముఖ్యతను కలిగివున్నది.

సమ్మె ముగిసిన వెంటనే మిక్కిలి శ్రద్ధ వహించి పారిశ్రామిక సంబంధాలు శాంతంగా, శాంతియుతంగా నెలకొనుటకు అనువైన వాతావరణం సృష్టించబడింది. సమ్మె తరువాత ఏర్పడిన పరిస్థితిని సరిచేయుటకు దానిగూర్చి వచ్చిన విభిన్న ఆదేశాలను అమలు జరుపుటకు ఎంతో ప్రాముఖ్యత ఇవ్వబడినది. ఉద్యోగుల క్షమనిష్ఠురాలను చూచుటకు ఏర్పడిన యంత్రాంగాన్ని ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించుటకు పీఠికగ విధంగా, పూర్తిగా సన్నద్ధం చేయబడింది. మిక్కుటి దూరంలోవున్న అతిచిన్న హోదాగల ఉద్యోగులతోకూడా సంబంధ బాంధవ్యాలు పటిష్టంగా ఏర్పాటు చేయబడ్డాయి. మూడవ వేతనసంఘం సిఫార్సులమూలంగా ఉద్యోగులకు ఇవ్వవలసిన జీతం, పెరిగిన పరిహారభత్యం, కరువుభత్యం పెన్షన్ లాభాలకు సంబంధించిన బకాయిలను పూర్తిగా త్వరగా ఉద్యోగులకు చెల్లించడం జరిగింది. వారికి ఇతర సౌకర్యాలుకూడా కల్పించబడ్డాయి.

ఆవసరమైన సరకులు, ఉద్యోగులకు సరసమైన ధరలకు లభింపజేయుటకు ఉద్యోగుల వాడలలో సూపర్ బజారులు ప్రారంభించబడాయి. గుర్తించబడిన యూనియన్‌లతో సరాసరి సంభాషణలు జరుపుటకు పి.ఎస్.ఎం. సమావేశాలు ప్రారంభించబడ్డాయి. 1975-76 సంవత్సరములో ఉద్యోగుల సహాయనిధికి యివ్వబడే విరాళాలు కూడా రెట్టిపుచేయబడ్డాయి ఈ చర్యలన్నింటి మూలంగా ఉద్యోగులతో పాలనావర్గములవారి సమస్యలపట్ల సంతృప్తిపట్ల అత్యధిక ప్రాధాన్యతయిస్తున్నదనే విశ్వాసం కలిగింది.

సంతృప్తికరమైన ఈ వాతావరణం పునాదిగా పుండటంవల్ల దక్షిణమధ్యరైల్వే దాని సర్వీసుల విషయంలో, నిర్వహణను మెరుగుపరచగలిగింది. తద్వారా ప్రగతి శిఖరాలను కూడా అధిరోహించగలిగింది.

ప్రయాణీకుల రవాణా

ప్రయాణీకుల రవాణా విషయమై ఈ రైల్వే ప్రజల అభిప్రాయాన్ని అతి జాగ్రత్తగా పరిశీలిస్తోంది. ఈ పరిశీలన రైలు-రోడ్డు రవాణాలకు సంబంధించినదిపుంది. అందు నమితం ఏమార్గాలలో ఏ లాగాలలో అధిక ప్రయాణీకుల రవాణా ఆశక్తిగుంటుకు అస్కారమున్నది తెలుసుకొనుటకు, విపులమైన సర్వేలు జరుపబడ్డాయి. ఈ కృషిమూలంగా సాధించిన విజయచిహ్నంగానిలిం దాబాదు-గుంటూరులమధ్య కృష్ణా ఎక్స్‌ప్రెస్, హైదాబాదు-వాలేరుల మధ్య గోదావరి ఎక్స్‌ప్రెస్ పవేశపెట్టబడ్డాయి. ఈ రెండురైళ్ళ పరిచయమూలంగా ఆంధ్రపదేశ్‌లోని పధాన నగరాలమధ్య త్వరితమైన, సౌకర్యమైన సర్వీసులు ఏర్పాటు చేయబడాయి మొదట్లో కృష్ణాఎక్స్‌ప్రెస్ విశాఖపట్టణం వరకు పవేశపెట్టబడినను తరువాత ఇది గుంటూరు పొడిగించబడింది గోదావరి ఎక్స్‌ప్రెస్ ఇకేతర్ప్ర ప్రయాణము చేసి, త్వరగా గమ్యస్థానాన్ని చేరాలని భావించి, ప్రవేశపెట్టడం జరిగింది. ప్రధాన నగరాలమధ్య వేగంగా ప్రయాణముచేసే రైలుబండ్లు కావాలనే ప్రయాణీకుల కోరిక, ఈ రెండు రైళ్ళను ప్రవేశపెట్టడం మూలంగా బాగావరకు ఫలించింది. ఈ సంవత్సరంలో చేయబడ్డ మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు. కృష్ణా, బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లలో విజయవాడ-బొంబాయిలమధ్య సరాసరి ప్రయాణము చేసే రెండవతరగతి స్లీపరుకోచిని పవేశపెట్టడం, గోల్కొండ తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతి సికిందరాబాదులమధ్య ఒక రెండవతరగతి పెట్టెను గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు సర్వాపురంకు సేవచేయుటకుగాను ఒక స్లీప్‌కోచిని కాకినాడకు రెండు స్లీప్‌కోచీలను తరలించడం జరిగింది. మచిలిపట్టణం-రేపల్లెగుంట పాసింజరుకు ఒంగోలు తెనాలి ప్రయాణీకులకు సేవచేసే విధంగా ఏర్పాటు చేయబడింది. హైదాబాదు-పూరీ ఫ్యాసెంజరు రైళ్లను సికింద్రాబాదు వరకు సికింద్రాబాదు-మౌలాలి రైళ్ళను పుబకే సర్వరకు పొడగించబడ్డాయి. హైదరాబాదు-వారణాసిలమధ్య. వారానికి కొన్ని

కె ఎస్. రాజన్

జనరల్ మేనేజర్, దక్షిణమధ్య రైల్వే

రోజులు నడిచే రెండు అంతస్తీ పడుకోచీకి బదులుగా మూడు అదనపుగల పరిపూర్ణమైన కోచి యీ సంవత్సరము ప్రత్యేక రిమ ధ్యభాగమునుండి ఏర్పాటుచేయబడింది. అదేవెలలో రెండవతరగతి సాధారణ పెట్టెకు బదులుగా వాదరు-కొచ్చినుల మధ్య మూడు అంచలుగల స్లీపర్‌కోచి పెట్టబడింది ఈ దర్శలు అన్నిటివల్ల పజలలో అధికపరిమాణంలో సంతృప్తి కలిగింది. 1974-75 సంవత్సరములో ప్రయాణీకుల రాబడి సుమారు 37 కోట్లుదాకా పెరిగింది. ఈ రాబడి 1973-74 సంవత్సరములో రూ 30.40 కోటు అయినది. త్వరలోనే దక్షిణమధ్యరైల్వే వారానికి ఒకసారి నడిచే జయంతి జనతా ఎక్స్‌ప్రెస్‌ను పవేశపెటబోతుంది. ఇది హైదరాబాదు ఢిల్లీమధ్య నడుస్తుంది. ఫిబ్రవరి నెల చివరి వారంనుండి జూటా-మ దాసు ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు కొంతవరకు మూడు అంచలుగల రెండవ తరగతిపెట్టె ఏర్పాటుచేయబడింది. హైదరాబాదు-హౌరా ఎక్స్‌ప్రెస్‌లను, సికింద్రాబాదు-బెంగుళూరుల మధ్య మీటరు గేజుపై నడిచే ఎక్స్‌ప్రెస్‌లను వేగంగా నడుపుటకుగాను తీవ్రమైన అతోడన చేయబడుతోంది.

సరుకుల రైళ్ల నిర్వహణ

సమ్మె విరమణ జరిగిన తర్వాత సరుకులరైళ్ల నిర్వహణ చక్కబడింది. ఈ సంవత్సరములో పేర్కొనతగ్గ అభివృద్ధి కూడా సాధించబడింది. దీని మూలంగా రవాణాచేయాలని నిర్ణయించబడ్డ 18.9 మిలియను టన్నుల రాబడిని ఇచ్చే రాబడిని అంతగా ఇవ్వని సరుకులను రవాణా చేయగలుగుతాము. ఈ ఆశయాన్ని అధిగమించడమేగాక సుమారు ఒక మిలియను టన్నుల సరకుల రవాణాను ఎక్కువగా చేయడం జరిగింది. ఈ కృషిలో కొన్ని రికార్డులు స్థాపించబడ్డాయి. కొగ్గురవాణాలో ప్రత్యేకమైన స్థానం చేయడం జరిగింది. 1974 సంవత్సరం నవంబరునెలలో కొగ్గు రవాణా సగటున రోజు ఒక్కంటికి 672 వేగనులు అయింది. కొగ్గు రవాణా దేశంలోని 711 వేగనులకు 1975 సం.ఫిబ్రవరినెలలో 716 వేగనులకు పెరిగింది. ఇదివరకెన్నడూ కొగ్గు రవాణాలో ఇంత ప్రత్యేకమైన ప్రగతి సాధించబడలేదు. 1974-75 సంవత్సరముకు ముందుగా ఉన్నప్పటికీ మొత్తము సరుకుల రవాణా రోజు ఒక్కంటికి 1 214 వేగనులకంటే ఎక్కువ జరుగలేదు 1974 సం. ప్రత్యేకించి పేర్కొనాలంటే నవంబరు నెలలో ఈ రవాణా 1,248 వేగనులకు అభివృద్ధి చెందింది. ఈ రవాణా 1974 డిసెంబరులో 1,312 వేగనులకు, 1975 సంవత్సరము జనవరిలో 1227 వేగనులకు పెరిగింది మార్చినెలలో 1278 వేగనులకు అభివృద్ధి చెందింది. ఇది ఈ రైల్వే సాధించిన అత్యుత్తమ భారీరికార్డు.

రైళ్ల నిర్వహణ సామర్థ్యం, ఉత్పాదనలాభాల విషయంలోకూడా పేర్కొనతగ్గ పురోగతి సాధించబడింది.

ఈ వాసవము 1973-74 సంవత్సరములోగల ప్రతి వేగమును రోజు ఒక్కంటికి సాధించిన వేగము కిలోమీటరు ప్రతి ఇంజను రోజు ఒక్కంటికి సాధించిన ఇంజను కిలోమీటరు, వేగము టర్నరౌండు ప్రతి ఇంజను గంట ఒక్కంటికి సాధించిన ఇంజను కిలోమీటరు సంబంధించిన సంఖ్యా వివరములతో 1974-75 సంవత్సరములో సాధించిన సంఖ్యావివరాలను పోల్చినచో ఈ విషయము స్పష్టమవుతుంది.

చుట్టుపట్టవున్న రైల్వేలనుండి రవాణాను స్వీకరించే విషయంలోకూడా పోయిన సంవత్సరము కన్న 9 శాతం పగతి సాధించబడింది. ఎక్కువ ఆదాయం ఇచ్చే రవాణాగూర్చి కూడా పగతి సాధించబడింది ఆ విధంగా అధికంగా భారీదేయబడ వసువులు అనగా నూలు, బొగ్గు, చమురు, పీకీపకాయలు, చక్కెర, తనుటకు వాడుకొనే నూనెలు, సిగరెట్లు, బాగితము అయి వున్నాయి. వీటి రవాణా మూలంగా గత ఏడాది రు 1,30 కోట్లు ఆదాయమురాగా యీఏడాది 1975 సంవత్సరము ఫిబ్రవరివరకు రూ 9 94కోటు ఆదాయము వచ్చింది. అనగా ఈ విషయమై 26 2 శాతం పగతి సాధించబడింది అధిక ఆదాయం వచ్చే సరుకుల భారీ విషయంలోకూడా గత సంవత్సరంకంటె ఈ ఏడాది 8 8 శాతం పెరుగుదల సాధించబడింది. ఈ రైల్వేపై ఉన్నన్నమయే ఆదాయంలో అధిక రాబడివచ్చే వసువుల రవాణా, భారీలమూలంగా వచ్చిన ఆదాయం 20 శాతం అయి వున్నది. ఇది ఈ రైల్వేపై ఉన్నన్నమయ్యే మొత్తము రవాణాలో 10 శాతం మాత్రమే అయివుంది. తక్కువ ఆదాయం ఇచ్చే మధ్యరకం ఆదాయంవచ్చే సరుకుల రవాణాకూడా పెరిగింది

నేను ఈ విషయాన్ని ఇక్కడ ఎందుకు ప్రస్తావించానంటే ధరకంటే సేవలో కూడిన లాభదాయకమైన సరుకుల రవాణాను అభివృద్ధి చేయుటకు ఈ రైల్వే ఎలాంటి చర్యలు తీసుకున్నది మీకు తెలియజేయుటకు మాత్రమే అయి వున్నది ఇక్కడి సికిందరాబాద్-వాడీ బందరు, వాలీమార్-ధిల్లీల మధ్య ప్రస్తుతం అమలు బాటులో వున్న కంటైనర్ల భారీదేసే సర్వీసును పేర్కొనవచ్చును. భవిష్యత్‌లో ఈ పథమన రవాణా ఇంకా పెరగగలదు. 1970-71 సంవత్సరములో ఎతో కృషి తర్వాత సాధించిన కంటెయిర్ల ఉద్యమ భారీ సంఖ్య 1,602 కంటె ఈ ఏడాది 2 30 కంటైనర్లు అధికంగా భారీ చేయబడ్డాయి.

అనుబంధ బడ్జెట్ అమోదించబడ్డ పలితంగా రైల్వేబార్జీలు, రవాణా చార్జీలు, కూడా పెరిగాయి అందువల్ల భారీని ఉత్తమ విధంగా చేయుటకు, సామర్థ్యం పెంచుటకు, అదా చేయుటకు. కర్చు లన్నింటిని అదుపులో పెట్టుటకు కృషి చేయబడింది వీటి అన్నిటిమూలంగా ఎంతో లాభం కలిగింది. ఎంతో సంతృప్తికరమైన అంశం ఏమిటంటే ఈ ఆర్థిక సంవత్సరము మొదట్లో దక్షిణ మధ్య రైల్వే ఆర్థికపరంగా ఎంతో నష్టదాయకంగా పారంభమైనప్పటికిని, ఈ సంవత్సరము చివరికి అకపైలు అధికమించింది. ఈ రైల్వే రు. 7కోట్లు ఎక్కువ లాభాన్ని ఆర్జించుకోంది.

భవిష్యత్తులో జరగాల్సిన కార్యక్రమాల గూర్చి పేర్కొనాలంటే యీ రైల్వే సేవ లేసున్న పాంతం పారిశ్రామికంగా వృద్ధి సాయికంగా, వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీని అర్థం అనేకంగా రవాణా ఏర్పాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరము వుంది. మనదేశ ఆర్థిక పరిస్థితి మళ్లీపుంజుకుందోంది. ప్రస్తుత సంవత్సరములో 7 శాతం పారిశ్రామిక ప్రగతి జరుగగలదని భావించబడుతోంది అందువల్ల యీరైల్వే యీఏడాదిలో కొనిపోబాల్సిన రవాణా సంబంధించిన సంఖ్య 16.27 మి.బ.గా నిర్ణయించబడింది. గత ఏడాది ఈ సంఖ్య 13.39 మిలియను టన్నులు అయివుంది. దీని అర్థమేమంటే ఎగుమతికై బొగ్గు, ఇనుప ఖనిజము, సిమ్మెంటు, ఆహార ధాన్యాలు, ఎరువులు వగైరావంటి అన్ని భారీ సరకుల భారీలో పురోగతి సాధించాల్సి వుంటుంది. అదేవిధంగా ఈరైల్వే ద్వారా కొనిపోబడే రవాణాలకూడా అభివృద్ధి జరుగుతుంది. ఎందువలనంటే రైల్వేబోర్డు మొత్తము భారతరైల్వేలు ఈ ఏడాది 200 మిలియను టన్నుల ఆదాయం సమకూర్చే భారీ చేయాలని నిర్ణయించింది. ఈరైల్వేపై జరిగే భారీ అధికతరం చేయుటకు చుట్టుపట్టగల రైల్వేలనుండి ఎక్కువ సరుకుల రవాణాను స్వీకరించుటకు కృషి చేయడమే కాకుండా దక్షిణమధ్య రైల్వే - దానిపై జరుగుతున్న చోరీలను, దొంగతనాలను అగ్గిచుటకు. ఆదాయము విషయపై నష్టములకలిగించే సంఘటనలను అరికట్టుటకు, పయాణీకుల సర్వీస విషయంలోకూడా అభివృద్ధి చేయుటకు, సకాలంలో రైలు బండ్లను నడుపుటకు ఎక్కువ ప్రయత్నిస్తుంది

ఇటీవల బడ్జెటు పసంగంలో రైల్వే మంత్రి పేర్కొనినటుగా 1975-76 సంవత్సరము ఆశాజనకంగా గోచరిస్తుంది. ఇది మిక్కిలి వాసవమైన విషయం. 1975-76 సం. రైల్వేలకు ఆశాజనకమైనదని, ఆ సంవత్సరములో పరిస్థితి స్థిరపడి అన్ని రంగాలలో అభ్యుదయము సాధించబడగలదని అభివర్ణించారు.

ఈ సంవత్సరములో యీ రైల్వేకు సంబంధించిన మిగులు దగ్గిస్థం రూ 2,06 కోట్లు కాగా దాని ఆపరేటింగ్ నిష్పత్తి 73 శాతం, నికర ఆదాయ విషయమై దానిని కాపిటల్ ఎట్ చార్జి నిష్పత్తి 14 6 శాతం అయింది. గతంలో ఎన్నడూ దక్షిణమధ్య రైల్వే ఇలాంటి పశంసనీయమైన పగతిని సాధించలేదు ఈ పగతికి సంబంధించిన రికార్డును దక్షిణమధ్య రైల్వే సృష్టించింది. ఆర్థికపరంగా నిర్వహణ పరంగా ఇటీవల ముగిసిన 1974-75 సంవత్సరములో ఎన్నో అశాంతరాలనుఎదుర్కొనినను, విధించబడ్డ ఈ పగతి మూలంగా మనకు నిర్ణయించబడ్డ కర్తవ్యాన్ని నిర్వహించుటకు తగిన బలం, విశ్వాసమనకు తప్పక లభిస్తాయి. ఇప్పుడుదక్షిణ మధ్యరైల్వే అది సేవచేస్తున్న పాంతంలో రవాణా ఆవసరాలను ఎల్లవేళ లా చేయుటకు పూర్తిగా సిద్ధం చేయబడింది అదేకాలంలో రవాణారంగాలలోని సంస్థలను పభుత్వం అనుకూలి పెట్టబడితే, దేశ ఆర్థిక వ్యవస్థకు దాని వాటాకు విరాళమిస్తోంది.

తెలుగు సభలపట్ల కాళోజీ హర్షం

సన్మానానికి రాజాలనని వివరణ

వరంగల్. ఏ ప్రిల్ 18

ప్రపంచ తెలుగుమహాసభలు జరగడం హర్షదాయకమని, అయితే రాష్ట్రమంత్రిగా అధ్యక్షుడిగా సన్మానం జరుగనున్నందున తన సన్మానానికి తాను హాజరు కాజాలనని శ్రీ కాళోజీ నారాయణరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన పకటన పూర్తిపాఠం యిలా ఉన్నది.

12-4-75 నుండి వారంరోజుల పాటు తెలుగు పపంచం 'వెలయడం' నాకు ఎంతో సంతోషంగా వున్నది. పపంచంలో ఎక్కడెక్కడనో నివసిస్తున్న తెనుగుమాట్లాడేవారు తెనుగును తమ భాషగా తలచేవారు అంతా ఒక వేదికపై సమావేశమ పండుగజరుపుకోవడం పగతి తెనుగువానికి సంతోషదాయకమే

ఆదిసమావేశంలో నన్ను సన్మానించడంకన్న భాగ్యం ఏముంటుంది నాకు పపంచ తెనుగు మహాసభల యీ నిర్ణయాన్ని నేను సంతోషంగా స్వీకరిస్తున్నాను కాని సన్మానంచేసే సమావేశం కూడా పపంచ తెలుగుమహాసభల కార్యక్రమంలో ఒక భాగం. ఆ సభల నిర్వహణ ఆప్త రా. పభుత్వ అధ్యక్షతలో జరుగుచున్నది. ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఆ. పు. రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంగళరావుగారు.

ఆం. పా రా. పభుత్వమంత్రివర్గానికి చెందిన ఏ మంత్రిగారి అధ్యక్షతలో జరిగే సభలలో సమావేశాలో నేను పాల్గొననని 1969లో నిర్ణయించుకున్నాను ఆ సమావేశమునన్ను సన్మానించేదనుదానికి అధ్యక్షత ఆ పా. రా. మంత్రిదైతేనేను వాల్గొన ఇచ్ఛగింపను

పపంచ స్థాయిలో జరిగే సన్మానం కేవలంఆ. పా రా పభుత్వమంత్రి మాపు అధ్యక్షతవలనవనాకు దక్కకుండా పోతున్నది ఇదికడు విచిత్ర పరిస్థితి నా అసహాయ స్థితిని పపంచ తెలుగు మహాసభల పతినిధులుగమ నిస్తారని వారి సన్మానాన్ని సభకు హాజరై స్వీకరింపలేని నన్ను నన్ను సహృదయతో చూస్తారని ఆశపడుతున్నాను. నేను సన్మానాన్ని స్వీకరిస్తాను నవంచ తెలుగు మహాసభలను గౌరవిస్తున్నాను కాని అధ్వరము వహించినవారిలో సహకరించలేను. నా సన్మాన సభకు హాజరుకాలేను.

ఇంటర్మీడియేట్ బోర్డు సిబ్బంది 'నిరసనవారం'

హైదరాబాదు. ఏ ప్రిల్ 13

రాష్ట్ర ఇంటర్మీడియేట్‌బోర్డుకు చెందిన సిబ్బంది, కోర్కెల సాధనకై నిన్నటి నుండి ఇరవైనాలుగు 'నిరసన దినా'న్ని పాటిస్తున్నారు. ఈ నెల 17వరకు ఈ ఆందోళన కొనసాగుతుంది.

సిటీ అసెంబ్లీ, డి. ఎ. చెల్లించాలని, విద్యార్థులగల సిబ్బందికి పమోషన్లు ఇవ్వాలని, ఉద్యోగులు క్రమబద్ధం చేయాలని వారు కోరుతున్నారు.

పంచాంగం

సోమవారం, ఏప్రిల్ 14

స్వస్తి శ్రీ చాంద్రమాన రాక్షసనామ సంవత్సర చైత్ర శుక్ల తదియ రాత్రి గం. 1-11 నిల వరకు తదుపరి చవితి భరణి ఉదయం గం. 6-11 నిల వరకు తర్వాత కృత్తిక వర్జం సాయంత్రం గం. 6-45 నిల నుండి గం. 8-25 నిల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము

ఉదయము కొత్త వ్యాపారము పారంభమునకు, పయాణములకూ ఉద్యోగ పయత్నములకూ గృహ వసతి యందు మార్పులకు శుభము

మధ్యాహ్న సాయం సమయాలు క్రీడారంగ సంబంధ విషయములకూ, సహకారంగ సభలకూ శుభము.

వ్యాపారస్థులకు మంచి బంగారము నూకులు, షేర్ధర హెచ్చును నూనెలు, నూనెగింజలు పతి, జనపనార యథాతథముగా నుండును.

"సాగర్ సామ్రాట్" అద్భుతగాథ:

మరి 10-15 సంవత్సరాలలోగా చమురు ఉత్పత్తిలో స్వయంసమృద్ధిసాధ్యమయేసూచన

బొంబాయి. ఏ ప్రిల్ 18 (పి.టి.ఐ)

మరిరెండు డిల్లింగ్ నౌకలు లభించడంతోనే, సాగర్ సామ్రాట్‌తో సహా మొత్తంమూడు నౌకలుకలసి బొంబాయి తీరజలాలలో చమురు అన్వేషణ కార్యక్రమాన్ని వచ్చే సెప్టెంబర్‌లో వర్తాలాలం అదుపరి మూడు రెట్లు అధికంగా సాగిసాయి

గతవారం "సాగర్ సామ్రాట్"ను సందర్శించిన పి. టి ఐ విలేఖరి ఒక వ్యాసంలో ఈ విషయం పేర్కొన్నారు. ఆ వ్యాసంలో ఇంకా యీ క్రింది వివరాలున్నాయి:-

సాగర్ సామ్రాట్ నౌకను 13 కోట్ల రూపాయల ఖర్చుతో సమకూర్చుకోవడం జరిగింది సుమారు 14 నెలల వ్యవధిలోనే ఈ నౌక కార్యక్రమాలపాలవల్ల భారతదేశ తీర సముద్ర గర్భంలోగల అపారమైన చమురు సంపద వెలుగులోకి వచ్చింది భారత తీరజలాలలో చమురు అపారంగా లభించగలదని 1964 లోనే రష్యను చెప్పారు.

భారత పభుత్వ అభ్యర్థనపై 1964లో సోవియట్ నిపుణులు జరిపిన భూగర్భ సర్వేలోనే ఈ పాంతంలో చమురు లభించగలదని తొలిసారిగా వెలువడినవి పపంచంలోఎల్లా అత్యంతసంపన్నమైన చమురు బావులకు నిలయమైన మంచలాలలో బొంబాయి ఒకటి కాగలదని ఆనాదేరష్యను జోస్యంచెప్పారు

బొంబాయి పరిసరాల తీరజలాలలో చమురు లభించే అవకాశంగల పాంతం పిస్తీర్ణం 2500 చదరపు కిలోమీటర్లు కాగా, సాగర్ సామ్రాట్ ఇప్పటివరకు డిల్లింగ్ జరిపినది. 50 చదరపు కిలోమీటర్ల పాంతంలోనే అంటే పవిస్తరణలో అవకాశాలు ఎంత విస్తృతమో దీనివల్ల తెలియగలదు. ఈ పరిమిత కృషిలోనే 4 చమురుబావులను కనుగొని పరిశీలించడ ముగిసింది దాని పలితంగానే 1976 సెప్టెంబర్ నాటికల్లా, సంవత్సరానికి 10 లక్షల టన్నుల వంతున ముడిచమురు ఉత్పత్తిలో తొలిదశ కార్యక్రమం పారంభం కాగలదని చెప్పడానికి కేంద్ర పెట్రోలియం రసాయనిక పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ సాహసించారు.

1979 సెప్టెంబర్ నాటికి రెండవ దశ కార్యక్రమంలో సంవత్సరానికి కోటి టన్నుల ముడి చమురు ఉత్పత్తి సామర్థ్యంకాగలదని ఆశించడం జరుగుతున్నది. అప్పటికి చమురుమాత్రమే కాక గృహవినియోగాలకు, పరిశ్రమలకు ఇంధనవాయువు కూడా లభించగలదు.

ఏదేశీ సంస్థలకు అప్పగించడానికి మారుగా చమురు అన్వేషణ ఆవిష్కరణ ఉత్పత్తి తమ చేతుల్లో నిలిచాయి. బొంబాయి తీరజలాలవంటి చమురు లభించే పాంతం మరొకటి కూడా కనుగొనగలదని చమురు ఇంధనవాయువు వ్యవహారాల కమిషన్‌కు చెందిన నిపుణులు చెబుతున్నారు.

అదనేరు నేలకే తానున్న 10-15 సంవత్సరాలలో భారతదేశం చమురువిషయంలో స్వయం సమృద్ధికాగలదు

శ్రీ మాలవీయ పేర్కొన్న సౌరాష్ట్రం నుండి లక్షద్వీపాలవరకుగల సముద్ర మండలమేకాకుండా బొంబాయిలో గోదావరిమండలంలో కూడా చమురు అన్వేషణ కృషి ఫలపదమయ్యే అవకాశాలు బలవత్తరంగా ఉన్నాయి

భారతదేశపు చమురు పరిశ్రమలను విదేశీ చమురు కంపెనీల కబంధహస్తాల నుండి విముక్తం చేయాలంటే పధానపాత్ర వహించిన శ్రీ కె. డి. మాలవీయ గత సంవత్సరం మంత్రివర్గంలో చమురుశాఖ మంత్రిగా పునః పవేశం తదుపరి చమురు అన్వేషణను వేగ ఎత్తున పోత్సహించారు.

ఈ అన్వేషణ కార్యక్రమం యావద్భారతజాతికి మహోత్సాహం కలిగించిన దని పధాని ఇందిరాగాంధీ ఈ నెల 10న అభివర్ణించారు. అయితే 1960 దశాబ్దారంభంలో మొదటిసారి చమురు అన్వేషణ కార్యక్రమంగా బాలా మంచిగోడగా ఇటీవల దాకా సాగుతూవచ్చింది. అయితే ఇప్పుడు అత్యంత స్వల్ప వధిలోదేశాన్ని చమురు విషయంలో స్వయం సమృద్ధం చేయాలనే లక్ష్యంతో శరవేగంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

దేశంలోని ఇతర పాంతాలలో ఉత్పత్తితో నిమిత్తంలేకుండా బొంబాయి తీర సముద్ర జలాలలో అన్వేషణ ముగిసిన వుడు చమురు ఉత్పత్తి ఇప్పటి అంచనాల కన్నా ఎన్నో రెట్లు అధికంకాగలదనీ సాగర్ సామ్రాట్‌కు చెందిన నిపుణులు పేర్కొంటున్నారు.

280 అడుగుల ఎన్నుల చమురు అవసరాలలో మూడింట రెండువంతులు దిగుమతి చేసుకొంటున్న భారతదేశం చివరకు చమురు ఎగుమతి దేశాలలోని ముఖ్యమైన వారిలో ఒకటిగా ఆవిర్భవించగలదని వారు చెబుతున్నారు.

ఈనెల 10వతేదీన పధాని ఇందిరాగాంధీ సాగర్ సామ్రాట్ సందర్శించి, అక్కడి ఇంజనీర్లు, నిపుణులు, పనివారిని అభినందించారు

పధాని ఇందిరాగాంధీ అపెకార్యదర్శి శ్రీ పి.ఎన్. హక్సార్ తోక్యాంపలనే బొంబాయి తీరజాలాల అన్వేషణ విదేశీ సంస్థల వాటబడకుండా దాగిపోకుండా, చమురు ఇంధనవాయువు కమిషన్‌కు ఆ బాధ్యత అప్పగించడం జరిగిన దని ఈ శాఖ వేత్తలు పేర్కొన్నారు.

అనాటి తన పసంగంలో శ్రీ కె. డి. మాలవీయకూడా ఈ విషయం పేర్కొన్నారు

ఒక యువ సాంకేతిక పవీణుడు యిలా అన్నారు: మేము. ఏ అమెరికనీకు, బిటిష్‌వారికు తీసిపోము వారంత సమరంగా పని చేయగలము మాకు కావలసినదల్లా, అవసరమైన సాధన సంపత్తి, ప్రయత్నాలలో పోరాటాలు అనివార్యమనే సదవగాహన పతికలకు ప్రజలకు ఉండడం అవసరం. చిక్కు లేర్పడగానే వెనుకంజ వేయరాదు. పతి సమస్య ఆ తదుపరి తలెత్తనంతగా నెదుర్కోవడానికి తగిన పరిజ్ఞానాన్నికలిగి నుండి."

మరో నిపుణుడు యిలా అన్నారు. సాగర్ సామ్రాట్ శాశ్వతదశలో ఏర్పడిన చిక్కులను పరిష్కరించుకొని పతికలలో వాటోపవాదాలూ చెలరేగిదానివలితంగా కన్న అధికార స్థాయిలో అపనమ్మకం ఏర్పడకపోయి ఉంటే, అదశలోనే మరో రెండు డిల్లింగ్ నౌకలు కొనుగోలుకు పభుత్వం అనుమతి లభించి ఉండేది అవే నౌకలు ఇప్పుడు మూడురెట్లు హెచ్చుతరలు చెల్లిసేసేకాని లభించవు.

మరో రెండు డిల్లింగ్ నౌకల సేకరణ యత్నాలు సెప్టెంబర్ మాసాంతం నాటికి ఫలితగలవని చమురు ఇంధన వాయువు కమిషన్ అధ్యక్షుడు శ్రీ బి. ఎన్. పసాద్ పేర్కొన్నాడు

ఈనెల 6వ తేదీన 4వ బావిలో 1540 మీటర్ల లోతున చమురు లభించగలదని సాగర్ సామ్రాట్ డిల్లింగ్‌లో తెలిసింది. 10వ తేదీన పధాని వచ్చి సమీపంలో ఉన్న టాంకర్‌లోకి సరఫరాకు పారంభోత్సవం జరిపే సమయానికి 500 టన్నుల ముడి చమురును సాగరుసామ్రాట్ సిబ్బంది సిద్ధం చేసిందంటే వారి దృఢసంకల్పం, దీక్షలకు నిదర్శనంగా భావించవచ్చు.

బొంబాయి తీరజలాలలో లభించే ముడి చమురు సహజవాయువులో కలసిఉంటుంది భూగర్భంలో అపరిమితమైన ఒత్తిళ్లలో ఉన్నందుకేనేమో చమురూపంలోనే ఆవాయువు వల్ల పమాదం లేదు. కాని పైకరావడంతో అది ఆవిరై పోవడంతో అది పమాదకరం మౌతుంది.

సాగర్ సామ్రాట్‌నుండి టాంకర్‌లోకి తొలిసారిగా చమురు పంపడంనందర్భంలో ఒకవిధ తేలికతనం జరిగినది. సాగర్ సామ్రాట్‌కు చమురు అన్వేషణలో తోడ్పడ డానికి సమీప లోన

సమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని పటిష్టం చేసే యత్నం

సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభిస్తూ కొత్త రఘురామయ్య వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

కాకతీయనగర్, ఏప్రిల్ 13

తెలుగు ప్రజల మధ్య భావసమైక్యతను పటిష్టం చేయడానికి, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతులకు కొత్త రూపాన్ని తివ్రతానికే ఈ పర్వ తెలుగుమహాసభలు ఎంతగానో ఉపకరిస్తాయని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నిన్న ఇక్కడి వారంరోజుల పాటు జరిగే సాంస్కృతికోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఈ ఉగాది పండుగ చారిత్రక ప్రాధాన్యంగల దినంగా ప్రాముఖ్యత వహిస్తుందనీ, తెలుగుసంస్కృతికి అనన్య గౌరవాన్ని లభింపజేస్తున్న తరుణం ఇదనీ ఆయన అన్నారు.

తెలుగు ప్రజలందరూ నేడు ఏకీభవించే పథకం అనే మాటనేమరచినమైత్రీ సాధన అనే ఏకసూత్ర పథకం క్రింద ఇక్కడ సమావేశమైనారని ఆయన అన్నారు.

మహాసభల సాంస్కృతికకార్యక్రమాల కమిటీల అధ్యక్షుడు, సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ బాట్లం శ్రీరాములు సభకు స్వాగతం చెబుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 13 వందల మంది కళాకారులు ఈ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని చెప్పారు.

కార్యక్రమాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు, ఆర్థిక, సమాచారశాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిమాట్లాడుతూ తెలుగు సంస్కృతి విశిష్టతను వివరించారు.

ఆచార్య ఎన్. జి. రంగా ఈ సభలో మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంకోసం ఎంతో త్యాగాలు చేసిన పొట్టి శ్రీరాములు, కొండా వెంకటప్పయ్యపంతుల మహనీయులకునివాళులర్పించారు.

రవాణా మంత్రి శ్రీ పోక్కారావు సభకు అధ్యక్షత వహించారు.

నేడు సాంస్కృతిక కార్యక్రమాల మొదటఅంశంగా డాక్టర్ సి. నారాయణరెడ్డి "దక్షిణాదిన తరతరాల తెలుగు" నృత్యరూపకం ప్రదర్శించారు. తర్వాత వివిధ అంశాలు జరిగాయి.

ఈ కార్యక్రమాల ప్రారంభానికి పూర్వం వివిధ రంగాలలో ప్రముఖులైన 16 మందిని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సన్మానించారు.

శ్రీయుత ఆచార్య ఎన్.జి.రంగా, రాయప్రోలు సుబ్బారావు, బుర్రా వెంకటప్పయ్య, టి.డి.ఎస్. తాతాచారి, ఎస్. ఎల్. ఇస్లామ్, ఎమ్.వి. నియోగి, రావాడ సత్యనారాయణ, డాక్టర్ ఎస్. భాను ప్రసాద్, ఎ.ఎస్.రావు, ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్య, ప్రొఫెసర్ బి. రామచంద్రరావు, శ్రీయుతులు సంగల లక్ష్మీబాయి, యల్లా ప్రగడ సీతాకుమారి, కనపర్తి పరిపూర్ణమ్మ నేడు సన్మానం పొందిన వారిలో ఉన్నారు.

శ్రీలంక రేడియో స్టేషన్‌లో ఎనౌన్సరుగా పనిచేస్తున్న శ్రీమతి మీనాక్షిహెన్నాడి తన పదవీకాలపు ప్రత్యేకతో సభా సదులను ముగ్ధుల్ని చేశారు.

గాంధీఫీస్‌లో ఈ నెల 10వ తేదీన జరిగిన రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. కార్యకర్తలసమావేశంలో పాల్గొంటున్న ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి చిత్రంలో చూడవచ్చు.

గవర్నరు బాలానగర్ పారిశ్రామికవాడ సందర్శన

హైదరాబాద్, ఏప్రిల్ 13 (పి.స)

రాష్ట్రగవర్నర్ శ్రీ టి. అంజయ్యరెడ్డి బాలానగర్ ఇండస్ట్రియల్ ఎస్టేటును సందర్శించారు.

గవర్నర్ అధికారులు మర్యాదపూర్వకంగా తోసుపుచ్చారు దగ్గర పరిశ్రమను సందర్శించారు. ఆయనకు అనుమానమున్నచోట పరిశ్రమల కార్యదర్శి శ్రీ రామమూర్తి, డైరెక్టర్ శ్రీ కిష్టన్ అధికారులను సందేహాలు సూచనలు చేశారు.

చేనేతమంత్రి శ్రీ వి. కిశోరులు గవర్నర్‌కు స్వాగతం పలికారు

గవర్నర్ స్వయంగా ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ పరిశ్రమలను సందర్శించి వారి సమస్యలను, సాధక బాధకాలను అడిగి తెలుసుకొన్నారు

చేనేతమంత్రి, పారిశ్రామిక అభివృద్ధికి సహకారులు అయిన శ్రీ కె. వి. కేశవులు, గవర్నర్‌కు పారిశ్రామికవాడ వివరాలను తెలియచేస్తూ 30 ఎకరాలలో పారిశ్రమిక ఈ వాడ మరో నూరు ఎకరాలకు విస్తరిస్తోందని అన్నారు

స్వామి రామతీర్థ యువ పరిషత్తు

హైదరాబాద్, ఏప్రిల్ 13

స్వామి రామతీర్థ యువపరిషత్తు సర్వ సభ్య సమావేశం శ్రీ మల్లప్ప అధ్యక్షతన నిన్న ఇక్కడ జరిగినది

ఈ కింద వారు నూతన కార్యవర్గం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు

శ్రీ యుతులు ఎం. భూపాలరెడ్డి (అధ్యక్షుడు) గజేశ్వర్ సింగ్, దయానంద్ గౌడ్ (ఉపాధ్యక్షులు) గోపాల్ స్వామి (ప్రధాన కార్యదర్శి) దత్ సింగ్, అశోక్‌కుమార్ (సంయుక్త కార్యదర్శులు) అశోక్‌సింగ్ (అర్గనైజింగ్ కార్యదర్శి, ఎ రాజేశ్వరరావు కోశాధికారి.

సామరస్యపూర్వకంగా సమస్యల పరిష్కారం

ఐ ఎన్ టి యు సి సభలో ముఖ్యమంత్రి హితవు

హైదరాబాద్ ఏప్రిల్ 13

సమస్యల పరిష్కారానికి శాంతియుత సామరస్య పద్ధతులను అవలంబించి సమస్యలను నివారించాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు

ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్ర ప్రథమ వార్షికోత్సవ సభలో పాల్గొని ప్రసంగించారు.

కార్మికులకు అన్యాయం తలపెట్టే యజమానులను క్షమించడానికి తాను వెనకాడబోనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

నెల 10 తేదీన ఇక్కడ జరిగిన రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, డైరెక్టర్లు బోర్డులో పాతనిధుల కన్నాలన్న కార్మిక వర్గం కోర్కెకు అనుగుణమైన పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. పరిశ్రమలలో పొలిటికల్ జోక్యాన్ని నివారించడానికి అధికారులు కృషి చేస్తున్నారని ఇది తొలగుతుందని శ్రీ వెంగళరావు అభిప్రాయపడ్డారు.

నవాజ్ భాస్ అధ్యక్షతన కొత్తగా ఎన్నికయిన రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. కి ముఖ్యమంత్రి మద్దతు ప్రకటించారు.

పోటీ ఐ ఎన్. టి. యు సి (రాష్ట్ర శాఖ) అధ్యక్షుడు, మాజీ కార్మికమంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి ప్రభుత్వవిధానాలకు పరోక్షంగా ఇదంతా రాంధి విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన సాగిస్తామంటూ ఉపన్యాసాలు చేస్తున్నారని ఇది గర్హనీయమైన విషయమని ఆయన అన్నారు తాను కార్మికుడుగా ఉన్నప్పుడు కార్మికుల సంక్షేమం కోసం శ్రీ కోసంజీవరెడ్డి చేసినకృషి ఏమిటని ఆయన ప్రశ్నించారు. తాను అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ విధానాలు బాగున్నాయి కాని అధికారంనుండి వైదొలగిన తర్వాత శ్రీ సంజీవరెడ్డికి ఆ విధానాలు తప్పుడు పథకాలుగా కనిపిస్తున్నాయా? అని ఆయన అన్నారు.

రాష్ట్ర పరిశ్రమలు పంత పయిత్నంగా ఈ రాష్ట్రంలో అలజడికి అవకాశాలులేవని, ముఖ్యమంత్రి స్పష్టంచేశారు

ఐ. ఎన్. టి. యు. సి. నాయకులలో లంతన పక్షాలపట్ల కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య సరసన తమపాత్ర నాయకుడనం చరిసి సమస్యపరిష్కారాలను పరిష్కరించేయాలని ఆయన కోరారు ఐ ఎన్. టి. యు సి కి విజ్ఞప్తి చేశారు (ప్రమత్తిణలో కార్మిక ఉద్యమాలు నిర్వహించాలని శ్రీ అ. జయ్య కార్మిక సంఘాలకు హితవు చెప్పారు

కార్మికవిరోధి పాతనిధుల పరిహారం అసలైన కార్మికసంక్షేమానికోసం ఏర్పాటయిన ఐ. ఎన్. టి. యు. సి. కలవాలని కేంద్రకార్మికమంత్రి శ్రీ కె. పి. కేశవులు సూచించారు. పోటీసంస్థలోని నియంతృత్వ ధోరణులను ఈ సంస్థలో ప్రవేశించకుండా జాగ్రత్తపడాలని ఆయన హెచ్చరించారు.

పంచాయితీరాజ్‌శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్, కేంద్రమంత్రి శ్రీ జి. వెంకటస్వామి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. పెద్దిరెడ్డి కాసనసభ్యుడు శ్రీ నాగం కృష్ణ, నవాజ్‌భాస్ తదితరులు పాల్గొంటారు.

శ్రీ పి. పి. నాయుడు వందన సమర్పణ చేశారు

రాష్ట్ర ఐ ఎన్ టి. యు. సి. కి అంతకు ముందు జరిగిన ఎన్నికలో ఈ క్రిందివారు కార్యవర్గసభ్యులుగా ఎన్నికైనారు

నవాజ్‌భాస్ (అధ్యక్షుడు) శ్రీయుతులు జి. ఈశ్వర్ (ప్రధానకార్యదర్శి) నాగయ్య రెడ్డి, వి.వి. సుబ్బారావు, సీతాపతి, టి.రంగారెడ్డి, జి. బాలరాజ్, మహమ్మద్‌గౌస్ (ఉపాధ్యక్షులు) వెంకటేశం, ఎం. సత్యం (ఉపాధ్యక్షులు) పి. ఎం. నాయుడు (పథకకార్యదర్శి) ఎస్. బి. సత్యనారాయణ (కోశాధికారి) ఎం. ఎస్. శాస్త్రి, అమీరుద్దీన్ బాబు, ఎస్ ఆర్. మల్లేశ్, కె. రాఘవరావు, ఎస్. కె శ్రీనివాస్, పెద్దాడ పాపారావు (కార్యదర్శులు) నాగరాజ్, ప్రసాద్, కె. హనుమంతప్ప, ఎ. రఘురాములు, పి అప్పారావు, ఎ. సత్యం, డి. యాదగిరి, జి. శ్రీనివాసరావు (ఆర్గనైజింగ్ కార్యదర్శులు).

"డ్రగ్స్ కానికిల్" సిబ్బంది సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఇ. అబ్రహాం, "ఆంధ్రభూమి సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భాస్కర్ నేడాక్ ప్రకటనలో, ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్రశాఖ అధ్యక్షుడుగా ఎన్నికైన నవాజ్‌భాస్‌కు, ప్రధాన ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ జి. ఈశ్వర్‌కు, ఇతర కార్యవర్గసభ్యులకు అభినందనలు తెలిపారు.

కామన్వెల్త్ ప్రధానుల సభకు ఇందిరాగాంధి హాజరౌతారని ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 13 (పి.టి.ఐ)

ఈ నెల 29 నుండి జరిగే కామన్వెల్త్ ప్రధానుల సభలో పాల్గొనడానికి ప్రధాని ఇందిరాగాంధి జమైకా వెడతారని విదేశాంగ మంత్రి శ్రీ దినేష్ సింగ్ ప్రకటించారు.

హిందుస్థాన్ సమాచారవార్తా సంస్థ రజతోత్సవాలను ప్రారంభించడానికై శ్రీ దినేష్ సింగ్ కలకత్తాకు వచ్చారు. పదానితోపాటు తానుకూడా జమైకా వెడుతున్నట్లు ఆయన ప్రకటించారు.

23న ఆర్. టి. సి క్లర్కుల సమ్మె

హైదరాబాద్, ఏప్రిల్ 13

ఎక్స్‌గ్రేషియా చెల్లింపు, కరువుభత్యం పెంచింపు మొదలగు కోర్కెల సాధనకై ఆర్. టి. సి. లోని క్లర్కులు ఈ నెల 23వ తేదీన ఒక రోజు లాంఛనంగా సమ్మె చేస్తారని ఆర్. టి. సి. మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామమోహనరావు తెలియజేశారు.

కాంగ్రెస్‌నుండి రాజీనామాకు నలుగురు పశ్చిమ బెంగాల్ శాసనసభ్యుల నిర్ణయం

కలకత్తా ఏప్రిల్ 13 (పి.టి.ఐ)

నియోజకవర్గాల పునర్విభజన ఒప్పందం తమ ఇష్టానుసారం రూపొందించిన పత్రికాసమావేశంలో నిరసనగా లోక్‌సభకు కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి శ్రీ అద్వైతకాంత బోస్ నాయకత్వాన నలుగురు శాసనసభ్యులు పార్టీనుండి రాజీనామా చేయాలని నిన్న నిర్ణయించుకొన్నారు

పత్రికా పత్రనరుల సమక్షంలో ఈ విషయం ప్రకటిస్తూ కాంగ్రెస్‌లో పార్టీలోని పరిస్థితి ప్రభావానికిలోనై కమిషన్ నిర్ణయాలు గైకొన్నదనీ అనేక విసయాలు అవమానకరంగాయి" అని శ్రీ బోస్ ఆరోపించారు.

ఈ నలుగురు శాసనసభ్యులు రాష్ట్రకాంగ్రెస్ ముఖ్యనాయకులతో "తిరుగుబాటుపర్యాసికి" చందినట్లు అందులో ఒకరైన శ్రీ బరోడ్ బరన్‌దాస్ పాత్రికేయులతో పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని రద్దు చేయడంతో పాటికి ఆ ప్రాంతం కలిగిన కమిషన్ ఏర్పాటులో "తమ రాజకీయ భవితవ్యానికి భంగం కలిగించేవిగా" ఉన్నాయని వారు పేర్కొన్నారు.

"మా సర్దానికి న్యాయం జరగకపోతే రాజీనామా చేయాలని మేమందరంకలసి నిర్ణయించుకొన్నాము" అని శ్రీ బోస్ అన్నారు

కమిషన్ నివేదిక మొన్న ప్రకటించారు. రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 280 నుండి 294కు పెంచినా, కలకత్తా నగర నియోజకవర్గాల సంఖ్యను 26నుండి 21కి తగ్గించారు.

తెలుగు మహాసభల సందర్భంగా బాలభవన్ కార్యక్రమాలు

హైదరాబాద్ ఏప్రిల్ 13

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా జవహర్ బాలభవన్ బాలలు జానపద నృత్యం, జానపద సంగీతం, చిన్నయసూరి పంచతంత్రం, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ (సురభి నాటకం) రుతువర్ణనం, దీపక మల్లి ప్రహసనాలు, అల్లావుద్దీన్ అద్భుత దీపం, స్పేస్‌బ్యాలెట్ మొదలయిన సాంస్కృతిక కార్యక్రమాలను జవహర్ బాలభవన్ ఆడిటోరియంలో 13వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 5-30గంటల నుండి 6-30 గంటలవరకు ప్రదర్శిస్తారు.

జవహర్ బాలభవన్‌లోను, ఎగ్జిబిషన్ మైదానంలోను పిల్లలకు సంబంధించిన ఫిలిం ప్రదర్శనలు కార్టూన్ చిత్రాలు, మహాపురుషుల జీవితాలకు సంబంధించిన చిత్రాలు ప్రదర్శిస్తారు ఈ కార్యక్రమాలను చూడదలచినవారికి జవహర్ బాలభవన్ రిసెప్షన్ కౌంటర్‌లో పాస్‌లు ఇస్తారు.

"కొత్త డిజైను" ఆభరణాలు
పట్టు బ్యాంకర్ బంగారం
సూరజ్‌భాన్ అండ్ కంపెనీ
అమ్మకం కొనుగోలు తాకట్టు
సుల్తాన్‌బజార్, హైదరాబాద్.
ఫోన్: 42714
తాలి నుండి
గణేశ్ అండ్ కంపెనీ
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్.
ఫోన్: 83361.
(Khan & Sons)

పూర్ణిబంలో కొత్త జీవితం

మీరు బలహీనతతో ఉంటివేమోనని అనుభవంగల ప్రముఖ డాక్టర్ రానా గవర్నమెంట్ రిజిస్టర్డ్ నుండి సంప్రదించండి: ఎంతటి క్లిష్టమైన వ్యాధులు కేవలం పోస్టేటుగాచికిత్స చేయుదురు. మందులు విద్యుత్ యంత్రాల చికిత్సకూడా గలదు వేళలు ఉ॥9-00నుండి 1-00గంటలు సా॥ 4 నుండి 8-00 గంటలు

డాక్టర్ రానా
కోహినూర్ హోటల్, హనుమకొండ రోడ్
వరంగల్ (ఆ. ప్ర.)

(Khan & Sons)

జ్యోతిష మంత్రశాస్త్రం

ద్వారా రోగములు సరిచేయబడును మీ భవిష్యత్తు తెలియచేయ ద్వారా పరిగణ జెప్పబడును వ్యాధులు కష్టాలు తొలగిపోవుటకు ప్రేమ వివాహాలకు మిత్రత్వానికి ఉద్యోగ ప్రమోషన్ పిల్లలు మొదలగు బాలికి సరిగ సలహా పొందండి స్త్రీలకు ప్రత్యేక వసతులు వేళలు ఉ॥ 8-00నుండి 12-00సా॥4-00 నుండి 8-00 గం॥ వరకు సంప్రదించండి ఆదివారాలు కూడా తెరిచివుంచబడును

ఆర్. శక్తివాలా
బాంబల్లి రిలేస్టేషన్‌పక్క హైదరాబాద్
ఫోన్ 55497

(Khan & Sons)

చారిత్రాత్మకమైన ప్రపంచ తెలుగు మహాసభలు
మన తెలుగు సంస్కృతిని చాటుతాయి!
గొప్ప శ్రేణిలో గల
మా మెజస్టిక్ ఉపకరణాలు
ఉపయోగించే మీరెంతో హాయిని పొందుతారు!

అన్ని ప్రముఖ షాపులలో లభించును

ప్రత్యేక డిస్కౌంట్ వారం
అన్నిటిపై 10% నుండి 50% డిస్కౌంట్
12-4-75 నుండి 19-4-75 తేదీ వరకు
గొప్ప శ్రేణిలో స్త్రీల వస్త్రాలు ఇప్పుడే వచ్చాయి
ప్రపంచ తెలుగు మహాసభలకు విచ్చేస్తున్న
ప్రతినిధులకందరికి మా సుస్వాగతం!
femina
ఫెమీనా లేడీస్ షాపింగ్ సెంటర్
తాజ్‌మహల్ హోటల్ ఎదుట ఆబిడ్‌రోడ్ హైదరాబాద్ ఫోన్ 56404.
(Khan & Sons)

స్వాగతం! సుస్వాగతం!!
ప్రపంచం నలుమూలల నుండి వచ్చు తెలుగువారికి
మా హృదయపూర్వక
ప్రత్యేక తగ్గింపు
10%
HANDLOOM FABRICS KURNOOL LTD.
తెలుగు దేశంలో తయారైన
గద్వాల, పుంపుడు, వెంకటగిరి, మంగళగిరి
అసలు సిసలైన పెండ్లి జరి చీరెల చీరలు
పోచంపల్లి & పటోల పట్టు చీరలు
సిద్దిపేట, నారాయణపేట కాటన్ చీరలు లుంగీ పంచెలు పిల్లల పాలిస్టర్ చీరలు
చేనేత చీరలు మరియు చేనేత వస్త్రములు భారత దేశంలోనేగాక యావత్ ప్రపంచంలోనే మక్కువతో ప్రశంసించినవి.
నేడే సందర్శించండి.
హ్యాండ్‌లూమ్ ఫ్యాబ్రిక్స్
రాజభవన్‌రోడ్, క్రొత్తపేట, హైదరాబాద్
ఫోన్: [illegible]
ఉభయ నగరాలలో ఏకైక తెలుగు చేనేత కేంద్రం

సమైక్యతకు సౌభ్రాతృత్వాన్ని పటిష్టం చేసే యత్నం

సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభిస్తూ కొత్త రఘురామయ్య వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

కాకతీయనగర్, ఏప్రిల్ 13

తెలుగు ప్రజల మధ్య భావసమైక్యతను పటిష్టం చేయడానికి, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతులకు కొత్త రూపాన్ని తివ్రతానికే ఈ పర్వ తెలుగుమహాసభలు ఎంతగానో ఉపకరిస్తాయని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నిన్న ఇక్కడి వారంరోజుల పాటు జరిగే సాంస్కృతికోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఈ ఉగాది పండుగ చారిత్రక ప్రాధాన్యంగల దినంగా ప్రాముఖ్యత వహిస్తుందనీ, తెలుగుసంస్కృతికి అనన్య గౌరవాన్ని లభింపజేస్తున్న తరుణం ఇదనీ ఆయన అన్నారు.

తెలుగు ప్రజలందరూ నేడు ఏకీభవించే పథకం అనే మాటనేమరచినమైత్రీ సాధన అనే ఏకసూత్ర పథకం క్రింద ఇక్కడ సమావేశమైనారని ఆయన అన్నారు

మహాసభల సాంస్కృతికకార్యక్రమాల కమిటీల అధ్యక్షుడు, సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ బాట్లం శ్రీరాములు సభకు స్వాగతం చెబుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 13 వందల మంది కళాకారులు ఈ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని చెప్పారు.

కార్యక్రమాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు, ఆర్థిక, సమాచారశాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిమాట్లాడుతూ తెలుగు సంస్కృతి విశిష్టతను వివరించారు

ఆచార్య ఎన్. జి. రంగా ఈ సభలో మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంకోసం ఎంతో త్యాగాలు చేసిన పొట్టి శ్రీరాములు, కొండా వెంకటప్పయ్యపంతుల మహనీయులకునివాళులర్పించారు.

రవాణా మంత్రి శ్రీ పోక్కారావు సభకు అధ్యక్షత వహించారు.

నేడు సాంస్కృతిక కార్యక్రమాల మొదటఅంశంగా డాక్టర్ సి. నారాయణరెడ్డి "దక్షిణాదిన తరతరాల తెలుగు" నృత్యరూపకం ప్రదర్శించారు. తర్వాత వివిధ అంశాలు జరిగాయి.

ఈ కార్యక్రమాల ప్రారంభానికి పూర్వం వివిధ రంగాలలో ప్రముఖులైన 16 మందిని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సన్మానించారు.

శ్రీయుత ఆచార్య ఎన్.జి.రంగా, రాయప్రోలు సుబ్బారావు, బుర్రా వెంకటప్పయ్య, టి.డి.ఎస్. తాతాచారి, ఎస్. ఎల్. ఇస్లామ్, ఎమ్.వి. నియోగి, రావాడ సత్యనారాయణ, డాక్టర్ ఎస్. భాను ప్రసాద్, ఎ.ఎస్.రావు, ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్య, ప్రొఫెసర్ బి. రామచంద్రరావు, శ్రీయుతులు సంగల లక్ష్మీబాయి, యల్లా ప్రగడ సీతాకుమారి, కనపర్తి పరిపూర్ణమ్మ నేడు సన్మానం పొందిన వారిలో ఉన్నారు.

శ్రీలంక రేడియో స్టేషన్‌లో ఎనౌన్సరుగా పనిచేస్తున్న శ్రీమతి మీనాక్షిహెన్నాడి తన పదవీకాలపు ప్రత్యేకతో సభా సదులను ముగ్ధుల్ని చేశారు.

సైగాన్ పై తీవ్రస్థాయిలో దాడి జరిగే అవకాశం

సైగాన్, ఏప్రిల్ 13 (రాయిటర్)

విమోచనలాలు భారీయెత్తునరాకెట్లతో దాడిజరిపే అవకాశం ఉన్నదని పౌరులు ఒప్పందాల పకారం సైగాన్‌లోఉన్న విప్లవ ప్రభుత్వ సైనికబృందం ఉపనాయకుడునున్న సూచనప్రాయంగా చెప్పారు.

థియూ ప్రభుత్వాన్ని కూలదోయడానికి తిరుగుబాటుదారులు పథకాలు సిద్ధంగా ఉన్నదని వారంవారంజరిపే పత్రికా విలేకరుల గోష్ఠి సందర్భంగా నేడుమాట్లాడుతూ, వోయాంగ్ గియాంగ్ చెప్పారు.

సైగాన్‌చుట్టుపక్కల పలుప్రాంతాలలో భారీయెత్తున విమోచనలాలు దాడులు ప్రారంభించాయనే వార్తలు వ్యాపించిన తరుణంలోఆయన పైవిధంగా పకటించారు.

అమెరికన్లనూ, వియత్నామీయులనూ తరలించడం అనే పేరిట అమెరికా జోక్యం చేసుకొనే యత్నాలను ఆయన ఖండించారు.

సైగాన్‌కు 60 కిలోమీటర్ల దూరానగల ఎమ్పోవాన్ లాన్ పట్టణంపై దాడి జరుపుతున్న విమోచనలాలు వేల తెల్లవారుజామున పట్టణ ఉత్తర దిశలోని స్థావరాలను పశ్చరచుకుని ప్రభుత్వ బలాలను తరమివేసాయి.

ఆ పట్టణానికి 20 కిలోమీటర్ల దూరం నుండి ప్రభుత్వ బలాలు తిరోగమించి ఒక వంతెనను పేల్చివేసాయి.

ఆపట్టణంకోసం జరుగుతున్న పోరాటం ముఖ్యమైనది. సైగాన్ ప్రభుత్వ బలాల పోరాట పటిమకు దీనిని ఒక పరీక్షగా సైగాన్ ప్రభుత్వం పరిగణిస్తున్నది. ఆ పట్టణం కూడా పతనమైతే, సైగాన్ పాంతంలో ప్రభుత్వ బలాల ఆత్మస్థైర్యం త్వరితగతిన దెబ్బ తింటుంది

మేకాంగ్ డెల్టాకు, సైగాన్‌కు మధ్యగల రోడ్డులో పరపరాలు సాగకుండా కొంత హంతాన్ని విముక్తి బలాలు పశ్చరచుకున్నాయి.

ఆకాశవాణి

